సంపుటి : 4
సంచిక : 5
ఆగస్టు : 2004

# రచన

ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **సింగారం** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ) : 27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

డా॥ ఉన్నవ గోపాలక్రిష్ణ (రవి) స్మారక కథల పోటీ
వివరాలు - ఫలితాలు ... 21

సింహము - కుక్క - పులి
- చెరువు అనంతకృష్ణశర్మ ... 24

అమృత తిలకం
- వి.ఎస్. నారాయణ ... 30

పుంసా మోహన రూపాయ!
- యల్లాప్రగడ ... 36

సీక్రెట్
- బి.వి. రమణరావు ... 40

కంచిమేకలు
- శిరంశెట్టి కాంతారావు ... 47

పరివర్తన
- సుధారమ ... 54

హృదయానికి నచ్చే రంగుల కోసం
- ముదిగొండ శివకౌముదీ దేవి ... 58

కథాపీఠం :: నిర్ణయం
-నాదెళ్ళ అనూరాధ ... 68

కథాప్రహేళిక :: బామ్మా మేము బాగున్నామా!
- ఆనందకృష్ణ ... 87

## ప్రత్యేక రచన

కుటజం
- హిందీ : ఆచార్య హెజారీ ప్రసాద్ ద్వివేది
తెలుగు : కొండా విష్ణుప్రియ ...12

## శీర్షికలు

రచనా సమీక్ష ... 6
పజిలింగ్ పజిల్ - డా॥ కే.జి. జయరామిరెడ్డి ... 8
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 20
సాహితీవైద్యం -వసుంధర ... 64
కథాప్రహేళిక ఫలితాలు ... 84

## సీరియల్ రచనలు

వై.రాంబాబు & శాయి కథలు - నేపథ్యం ... 11
ఇంత రక్తపాతం ఎందుకు? ... 73
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి
అమెరికాలక్షేపం ... 96
- వంగూరి చిట్టెన్ రాజు

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

త్వరలో ప్రారంభం....

పూర్తిగా తెలంగాణా భాషలో రాయబడిన తొలి తెలుగు నవల

**"ముత్యాల పందిరి"**

రచన : డా॥ పోరంకి దక్షిణామూర్తి

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్
రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***



**యక్కలదేవర రామారావు గాంధి (అను) వై. రాంబాబు**

*__1961__లో తొలిసారి కలుసుకున్నాం. అప్పటిదాకా ఎవరికెవరమో. అప్పటి నుంచీ మొన్నమొన్నటి దాకా ఒకరికొకరం. నలభై మూడేళ్ల అనుబంధం.*

*మొన్న మే 23న ఈ లోకం విడిచి వెళ్లిపోయేడు మా రాంబాబు. భౌతికంగా దూరమైనా మానసికంగా నను వీడని నీడ తను.*

*అరవైలలో స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగి. అప్పడు నేను కాలేజి విద్యార్థిని. నా కన్నా నాలుగేళ్లు పెద్ద తను. అయినా మంచి సాహిత్యం పట్ల ఉన్న అనురక్తి మా ఇద్దర్నీ ఒకటి చేసింది. వృత్తిరీత్యా వ్యాపకాలు మారినా, ఊళ్లు మారినా మా స్నేహం అలా....అలా.... కొనసాగుతూనే వచ్చింది.*

*ఆ తర్వాతి కాలంలో తను జర్నలిస్ట్‌గా రూపాంతరం చెందాడు. ఆ రంగంలో వై.ఆర్.గాంధిగా సుపరిచితుడు. కథా సాహిత్యంలో వై.రాంబాబు & శాయి.*

*అరవై మూడులో 'యువభారతి' సంస్థ వ్యవస్థాపకులైదుగురిలో మేమిద్దరం కూడా భాగస్వాములం. ఆ సంస్థకి తన చేతివ్రాతతో దిద్దిన అక్షరాలు నేటికీ తళుకులీనుతూనే ఉన్నాయి.*

*తన గురించి ఏమన్నా రాద్దామంటే నాలుగు వాక్యాలు సరిగా రూపం సంతరించుకోవడం లేదు. కొన్ని వందల వేల సంఘటనలు, ఉత్తరాలు, జ్ఞాపకాలు చిందరవందరగా మెదడును తొలిచేస్తున్నాయి - చేస్తూనే ఉంటాయి.*

*మళ్లీ మరోసారి మా కథలను తల్చుకోవడం, అవి తయారైన వైనం గుర్తు తెచ్చుకోవడం - అలజడికి లోనుగావడం. కొత్త కథకులకు అప్పటి కొత్త కథకుల అనుభవాలు కొంతమేరకైనా ఉపయుక్తంగా ఉంటాయేమోనన్న యోచనతో ఈ సంచిక నుంచీ కొంచెం కొంచెంగా రాద్దామని మొదలు పెట్టాను. అదే మావాడికి నేనివ్వగలిగిన నివాళి.*

*ఈ సంచికను మా రాంబాబు దివ్యస్మృతికి అంకితం చేస్తూ....*

**141**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

## డా॥ ఉన్నవ గోపాలక్రిష్ణ (రవి) స్మారక కథల పోటీ

# డాక్టర్ ఉన్నవ గోపాలక్రిష్ణ (రవి) పరిచయము

**(జననం : 11.8.1939 - మరణం : 7.2.2004)**



**బం**దరులో మన స్వగృహములో పుట్టిన మొదటి బిడ్డవు నీవు. అమ్మ ఇందిరాదేవి ఠాగూర్ అభిమాని. నిన్ను ఎత్తుకుని 'రవీ' అని పిలుచుకున్నది. మన ఇంటి ముందు వడ్లకొట్లు, ఇంటి వెనుక గొడ్ల పాక, ఆ వెనుక గడ్డి వాములు. ఆ పరిసరాల్లో ఆవుదూడలతో అస్తమానము ఆడుకునే నిన్ను చూసి, భాగవత పారాయణులు తాత సుబ్బయ్యగారు, "గోపాలకృష్ణా" అన్నారు. అంతేకాదు. నీ చిన్నక్క హేమలతకు పేరు మార్చి "సుభద్ర" అన్నారు. నీకు అక్షరాభ్యాసముకు ముందే తాత నీ చేత బాలరామాయణము వల్లె వేయించారు. నవ్వు బడికి వెళ్ళడం మొదలు పెట్టాక నీకు తమ్ముడు పుట్టాడు. అమ్మ తన మేనమామ "గాంధి టోపి గవర్నరు" గారి జ్ఞాపకార్థం చిన్నకొడుకుని "రాఘ వేంద్రరావు" అని పిలుచుకున్నది. కాని, తాతగారు నీ తమ్ముణ్ణి "ముకుందా" అన్నారు. నీ అక్కకు నాయనమ్మ పేరు పెట్టుకున్నందున ఆమె పేరు మార్చే ఆలోచన ఎవరికీ రాలేదు. మిమ్మల్ని స్కూల్లో చేర్చినప్పుడు, నాన్న నీ పేరు గోపాలక్రిష్ణగా, తమ్ముడి పేరు రాఘవేంద్రరావుగా వ్రాసిచ్చారు. ఇంట్లో మాత్రము రవి, ముకుందులు ముద్దుపేర్లుగా నిల్చిపోయాయి.

నువ్వు బందరులో జైహింద్ హైస్కూల్లో చదువు పూర్తి చేసుకుని, తర్వాత ఆంధ్ర జాతీయ కళాశాలలో రెండేళ్ళు కాలేజీ చదువు పూర్తయ్యాక ఏమి చేయాలన్న ఆలోచన వచ్చింది. బందరులో తాత సుబ్బయ్యగారు ప్లీడరుగా స్థిరపడ్డారు. నాన్న రామయ్య చౌదరి, బాబాయి క్రిష్ణయ్య మద్రాసు లా కాలేజీలో చదివి బందరులో అడ్వకేట్స్‌గా ప్రాక్టీస్ చేశారు. కాని, మెడిసిన్ చదవాలన్న నీ కోరిక గుర్తించి, నాన్న నిన్ను కాకినాడలో రంగరాయా మెడికల్ కాలేజీకి పంపారు. నీవు హైస్కూల్లో వుండగా తాతగారు పోవడమూ, నాన్నకు డయాబిటీస్‌తో ఆరోగ్యము క్షీణించడము మొదలయింది. నువ్వు కాకినాడ వెళ్ళిన మరుసటినాడే చిన్నక్క నాగపూరులో ఎం.ఏ పాసయి ఇంటికి రావడము, తర్వాత కొన్ని నెల్లకే హఠాత్తుగా పోవడము జరిగింది. నాన్న కోర్టు కెళ్ళడము తగ్గించారు. పొలం వెళ్ళడము మానేసారు. వూడ్పుల రోజుల్లో, కోతల రోజుల్లో నువ్వు కాకినాడ నుంచి వచ్చి బందరులో పొలం పనులు చూసుకునేవాడివి. నాన్న నీ పెళ్ళి చూసారుగాని, మనుమడు శ్రీరాముని చూసుకోకుండానే స్వర్గస్థులయినారు.

నీ చిన్నప్పుడు నీ జాతకం వ్రాయించిన నాన్న, నీకు పంచాననయోగము వుందని సంతోషంగా చెప్పుకునేవారు. నీ జీవితంలో విషాదం నిండగానే ఇంటిల్లపాదికి జాతకాల్లో, ముహూర్తాల్లో నమ్మకం పోయింది. ముప్పై ఏళ్ళు నిండకుండానే నీకు భార్యావియోగము సంభవించడం అందరికి ఆశనిపాతమైనది. అమెరికా చూడ్డానికి వెళ్ళిన అమ్మ వెంటనే తిరిగి వచ్చింది. తన 61వ ఏట నీ ముగ్గురి పిల్లల బాధ్యత స్వీకరించి అందరిని ప్రయోజకులుగా తీర్చిదిద్దినది. అమ్మ ఆలనా పాలనలో నువ్వు డాక్టరుగా నీ విధులను నిర్వహిస్తూ, నీ పిల్లలతో, తర్వాత వారి పిల్లలతో ఆడుతూ, పాడుతూ, పుస్తకాలు చదువుకుంటూ, సదా పాటలు వింటూ, నవ్వుతూ, అందరినీ నవ్విస్తూ ముప్పైయేళ్ళు గడిపావు. నీకు అరవై దాటిన ఏడాదే అమ్మ పరమపదించారు. నీవు రిటైరయినావు. నీకు నీ ఆరోగ్యము మీద శ్రద్ధ లేకుండా పోయింది.

విజయవాడలో ఒంటరిగా రోజులు గడుపుతున్న నిన్ను, నీ అనుంగు చెల్లెలు లక్ష్మీకుమారి, బావగారు రఘునాథరావుగారు నిన్ను ఒప్పించి తమకు దగ్గరగా విశాఖపట్టణం తీసికెళ్ళారు. ఆరు నెలలు కంటి పాపలాగా చూసుకున్నారు. నాన్న వలెనే నీకు నలభై ఏళ్ళకే వచ్చిన డయాబిటీస్ తీవ్రమైనది. కిడ్నీస్ పనిచెయ్యడము మందగించాయి. నీ పెద్ద కుమారుడు శ్రీరాం, నీ మేనల్లుడు హరీష్ హైదరాబాద్ నుంచి వైజాగ్ వచ్చి మూడు నెలలు రాత్రింబవళ్ళు నిన్ను కనిపెట్టుకున్నారు. చివరి నెల్లో అమెరికా నుంచి వచ్చిన నీ కుమార్తెతో, అక్కతో చిన్ననాటి ముచ్చట్లతో, నచ్చిన పాటలు వింటూ, మెచ్చిన కథలు చర్చిస్తూ, లేని ఓపిక తెచ్చుకుంటూ నవ్వలేక నవ్వుతూ గడిపావు. అమెరికా నుంచి వచ్చే తమ్ముడి కోసం, ఆస్ట్రేలియా నుంచి వచ్చే చిన్న కుమారుని కోసం ఎదురుచూస్తూ శాశ్వత నిద్ర కొరిగావు, నిన్ను మర్చిపోలేని....

*తమ్ముడు: రాఘవేంద్రరావు* *కుమారులు: శ్రీరాం*
*గౌతం*
*చెల్లెలు : లక్ష్మీకుమారి*
*అక్క: విజయలక్ష్మి* *కుమార్తె : రేవతి*

# డా॥ ఉన్నవ గోపాలక్రిష్ణ (రవి) స్మారక కథల పోటీ సమర్పకురాలు శ్రీమతి విజయలక్ష్మి రామక్రిష్ణన్‌గారి స్వపరిచయం.



బిలాస్పూర్‌లో 1934లో పుట్టాను. బందరులో పెరిగాను. యం.యస్‌సికి బనారస్ వెళ్ళాను. కోయంబత్తూర్‌లో షుగర్‌కేన్ ఇన్‌స్టిట్యూట్‌లో పన్నెండేళ్ళు అసిస్టెంట్ బాటనిస్ట్‌గా పనిచేసాను. చెరుకు పంటకు సంబంధించిన రెండు పుస్తకాలకు కో ఆథర్‌గా రీసెర్చ్ చేసాను. ఆ పుస్తకాలు మినిస్ట్రీ ఆఫ్ ఎగ్రికల్చర్ ప్రచురణలు. 1969లో భర్త రామక్రిష్ణన్‌గారితో అమెరికా వెళ్ళి అక్కడే స్థిరపడిపోయాను. రాపిడ్ సిటీలో యిరవై రెండేళ్ళు కెమిస్ట్రీ టీచర్‌గా పనిచేసి రిటైరయినాను. ప్రస్తుతం సైన్స్ మ్యూజియంలోను, పబ్లిక్ లైబ్రరీలోను వాలంటీర్‌గా వున్నాను. రాపిడ్‌సిటీలో నేను మెంబర్‌గా వున్న రెండు అసోసియేషన్ వారు, వారిచ్చే కాలేజి, హైస్కూలు స్కాలర్‌షిప్ కమిటీల బాధ్యతలు నా కప్పగించారు.

చదువుకూ, వుద్యోగానికీ మధ్య ఆరు నెలలు ఖాళీగా ఉన్న సమయంలో, 1956 లో కథలు రాయడం మొదలు పెట్టాను. మొదటి మూడు కథలు 'ప్రజామత'లో వచ్చాయి. అమ్మా, నాన్న జీతం కట్టిన న్నాళ్ళూ విద్యార్థిగా చదువు సీరియస్‌గా తీసుకోలేదు. ఉద్యోగంలో చేరిన తర్వాత ఇంకెవరి సొమ్మూ వూరికే తినకూడదన్న నియమంతో ఒళ్ళు వంచి పనిచేసాను. ఉద్యోగ బాధ్యతలతో కథలు అప్పుడప్పుడు వ్రాయడమే జరిగింది. మొదట్లో "స్వతంత్ర"లో వచ్చేవి. తర్వాత "యువ" దీపావళి సంచికల్లో వచ్చేవి. ఒకటీ, అరా "భారతి", "అభ్యుదయ"లలో వచ్చాయి. ఒక నవల "కిశోరప్రాయం" 'జ్యోతి'లో సీరియలుగా వచ్చింది. నవలకు రెండు ముద్రణలు వచ్చాయి. యం. శేషాచలం అండ్ కంపెనీ వారు "చివరకు మిగిలేది" నవల మీద విమర్శకు పోటీ పెట్టారు (లేట్ 50స్ లేక ఎర్లీ 60స్‌లో). ఆ పోటీకి ఒకే బహుమతి ప్రకటించారు. అది వచ్చింది నాకు. ఇంతకు మించి నా రచనా వ్యాసంగము గురించి నాకు చెప్పుకునేందుకేమీ లేదు.

**- విజయలక్ష్మి రామక్రిష్ణన్**
(రాపిడ్ సిటి, అమెరికా)

---

# డా॥ ఉన్నవ గోపాలక్రిష్ణ (రవి) స్మారక కథల పోటీ ఫలితాలు

ఇచ్చిన సమయం కొంత తక్కువ కావడం వలన కాబోలు ఎప్పటికన్నా ఒక వంద దాకా తక్కువ కథలు పోటీకి వచ్చేయి. అయినా అందిన వాటిలో ఎనభై శాతం కథలు సామాన్య కథల స్థాయిని మించి ఉండడం సంతోషం కలిగించింది.

పోటీకి అందిన ప్రతి ఒక్క కథనూ ఇద్దరు న్యాయనిర్ణేతలు చదివి తాము బాగా మెచ్చిన కథలను చెప్పడం జరిగింది. ఇద్దరి నిర్ణయాలకూ సముచిత ప్రాధాన్యత యిస్తూ తుది ఫలితాలను నిర్ణయించడం జరిగింది.

న్యాయ నిర్ణేతల స్థూల అభిప్రాయాలు :

- కథా వస్తువుకి యిచ్చిన ప్రాముఖ్యం శిల్పానికి యివ్వలేదు.
- అధిక శాతం కథలు - 'అమెరికా వలస; పల్లె నుండి పట్నం వలస; వృద్ధులైన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చెయ్యడం, రైతుల కడగండ్లు, ఆత్మహత్యలు; పేదవర్గం వారి చదువులు' - వీటి చుట్టూ పరిభ్రమించాయి. దాంతో నవ్యత లేకుండాపోయింది.
- కొంతమంది ధైర్యం చేసి కొత్త యితివృత్తాల నెన్నుకొన్నా భాషాధ్యయనం కొరవడినందున కథలు అందంగా రాలేదు.
- మాజిక్ రియలిజం మీద మంచి కథలే వచ్చాయి.
- కథల నిడివి 100 పంక్తుల నుండి 900 పంక్తుల వరకూ ఉంది. సీనియర్ రచయితలు పోటీ మర్యాదను (250 పంక్తుల దాకా) పాటించారు.
- *చాలామంది పదాలు తప్పుగా రాశారు. ఉదా :*

| వ్రాసిన పదాలు | సరైన పదాలు |
| --- | --- |
| - అస్థవ్యస్థము | అస్తవ్యస్తము |
| - నాస్థికుడు, ఆస్థికుడు | నాస్తికుడు, ఆస్తికుడు |

| | |
|---|---|
| - భీభత్సము, భీబత్సము | బీభత్సము |
| - అంతస్థు | అంతస్తు |
| - ఆస్థి | ఆస్తి |
| - శిధిలావస్త | శిథిలావస్థ |
| - సంభందం | సంబంధం |
| - ఛాదస్తము | చాదస్తము |
| - దుర్ఘందం | దుర్గంధం |
| - కాళీ | ఖాళీ |

ఇలాంటివి ఘోరమైన తప్పులు కాకపోయినా కొద్ది సంయమనంతో సవరించుకో తగ్గవి.

ప్రకటించినట్లుగా బహుమతి మొత్తం రు. 25,000/-ని పదమూడు కథలు పంచుకున్నాయి. ఆనవాయితీ ప్రకారం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నిర్ణయించడం కుదరలేదు. మా దృష్టిలో ఎంపిక కాబడ్డ చాలా కథలు దరిదాపుగా సమాన స్థాయిలో ఉండడమే అందుకు కారణం.

రు. 2500/- బహుమతి పొందిన కథలు :

**అమృత తిలకం - పి.ఎస్. నారాయణ** *(హైదరాబాద్)*

**కంచి మేకలు - శిరంశెట్టి కాంతారావు** *(పాత పాల్వంచ)*

**మరో ఏసు మరణించాడు - భాగవతుల రామారావు** *(చిత్తరంజన్)*

**పారాహుషార్ - వారాల కృష్ణమూర్తి** *(హైదరాబాద్)*

**సీక్రెట్ - బి.వి. రమణరావు** *(పుట్టపర్తి)*

**సింహము-కుక్క-పులి - చెరువు అనంతకృష్ణశర్మ** *(చెన్నూరు)*

**విముక్తి - అనామకుడు** *(ముంబయ్)*

రు. 1250/- బహుమతి పొందిన కథలు :

**ఆఖరి ఆత్మ'హత్య' - వి-రాగి** *(రాజమండ్రి)*

**హృదయానికి నచ్చే రంగుల కోసం... - ముదిగొండ శివకౌముదీ దేవి** *(వరంగల్)*

**మహాప్రస్థానం - పి. చంద్రశేఖర అజాద్** *(హైదరాబాద్)*

**నిలబడు - పంతుల జోగారావు** *(విజయనగరం)*

**పరివర్తన - సుధారమ** *(ముంబయ్)*

**పుంసా మోహన రూపాయ! - యల్లాప్రగడ** *(విశాఖపట్నం)*

**బహుమతి పొందిన కథా రచయితలందరికీ రచనాభినందనలు!**

**పోటీలో పాల్గొని విజయవంతం చేసిన రచయితలందరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు!**

ఈ సంచికలో బహుమతి పొందిన ఏడు కథలను ప్రచురిస్తున్నాం. మిగతా ఆరు కథలు వచ్చే సంచికలో ప్రచురింపబడ్తాయి. సాధారణ ప్రచురణకు అంగీకరించిన కథల జాబితా కూడా వచ్చే సంచికలో ప్రచురించగలమనుకుంటున్నాము.

*- సంపాదకుడు*

## విదేశీ చందాదారులకు విన్నపం

విదేశాల్లో ఉన్న 'రచన' చందాదారులు తమ e-mail ID ని తెలియజేయవలసిందిగా పేరుపేరునా కోరుతున్నాము. చందా కాలపరిమితి పూర్తయిన వివరం తెలియజేయడానికి గానీ, పంపిన చెక్కులు అందినట్లు తెలియజెప్పడానికి కానీ వీలుగా ఈ విన్నపం!

RACHANA e-mail : **talpasai@rachana.net; rachanapatrika@hotmail.com; rachanapatrika@yahoo.com**

## రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనే పాఠకులకు ప్రత్యేక విన్నపం

ఇటీవల రైల్వే బడ్జెట్ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖమంత్రిగారు రైల్వేస్టేషన్స్‌లో ఉన్న బుక్‌స్టాల్స్‌ను స్థానిక సంస్థలకో, స్థానిక నిరుద్యోగులకో అప్పజెప్తామన్నట్లు వార్తలు వచ్చేయి. ఇదే జరిగినప్పుడు ఇప్పటిలా రైల్వేస్టాల్స్‌లో 'రచన' కాపీలు లభ్యమవడం అనుమానమే! ఆ కారణంగా రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనుక్కునే పాఠకులు చందాదారులుగా చేరడం అనివార్యం అని గమనించవలసిందిగా కోరుతున్నాము.

## మనియార్డరు ద్వారా చందా పొడిగించే చందాదారులకు విన్నపం

ఇటీవల చాలా సందర్భాలలో ఎం.ఓ. ఫారమ్ మీద మాకు పోస్ట్‌మాన్ అందించే భాగంలో పంపినవారి చిరునామా లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. మళ్ళీ ఆ ఎం.ఓ. పంపిన వారు ఉత్తరం రాస్తే గానీ అది ఎవరు పంపారో అర్థం కాని పరిస్థితి ఎదురవుతోంది. ఆ కారణంగా ఎం.ఓ. పంపేవారు తప్పనిసరిగా "Space for communication" అని ఉన్న భాగంలో తమ పూర్తి చిరునామా వ్రాయవలసిందిగా కోరుతున్నాము.

## రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 8. | **నేనూ-చీకటి (నవల)** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **నాటక దర్పణం** | డా॥ డి.యస్.యన్. మూర్తి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 14. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 15. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 16. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 18. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 19. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 20. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 23. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 45-00 | రు. 35-00 |
| 25. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 26. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 27. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 29. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 30. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 31. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 32. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్,<br>తెలుగు: డా. తుర్లపాటి రాజేశ్వరి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 33. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 34. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |

***A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI***

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044